

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM

TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 151 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శుక్రవారం 29 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్



## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు

హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):

వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసం లో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయ కులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గోని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.



# అల్పపీడనంతో అతలాకుతలం

- కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

2 లో



## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

### సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన

హైదరాబాద్,ఆగస్ట్28(సమయజ్యోతి ):

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.

## మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం



మిగతా 2 లో

- గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

ఎద్దపల్లి,ఆగస్టు 28(సమయజ్యోతి ):

గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు.

## రేవంత్ నీరో చక్రవర్తి

### వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత

### సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన



మిగతా 2 లో

సిరిసిల్ల,ఆగస్టు 28(సమయజ్యోతి ):

భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.



మిగతా 2 లో

## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన

### వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

మెదక్,ఆగస్ట్28(సమయజ్యోతి ):

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం పర్యటించింది.

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

## చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు



# జిల్లాలో విద్యాసంస్థలకు రెండ్రోజులు సెలవులు

**కామారెడ్డి,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

జిల్లాలో కురుస్తున్న అతి భారీ వర్షాలు మూలంగా మరో రెండు రోజులు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా అతలాకుతలమవ్వగా.. ఇవాళ కూడా ఆ జిల్లాలో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉంటే.. జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 62-87 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఈ రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ క్రమంలో విద్యాసంస్థలరు సెలవుప్రకటించారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# కాకతీయ పరిధలో పరీక్షలు వాయిదా

## డిగ్రీ, పిజి పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన

**వరంగల్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

పలు జిల్లాల్లో ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- గుర్తించామని ఆయన వెల్లడించారు.ఇంటర్ రెండో సంవత్సరం 13,256 సీట్లు-, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 12,668 సీట్లు-, ఆరో తరగతి 7,543 సీట్లు-, ఏడో తరగతి 5,192 సీట్లు-, ఎనిమిదో తరగతి 3,936 సీట్లు-, తొమ్మిదో తరగతి 2,884 సీట్లు-, పదో తరగతి 3,151 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

# కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

## మరో రెండ్రోజులు వర్షాలకు ఛాన్స్

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఒడిశా, వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ఆవర్తనం రానున్న 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే తూర్పు ఆగ్నేయ దిశ నుంచి ఈశాన్య బంగాళాఖాతం వరకు వృత్తాకార పవన ద్రోణి కొనసాగుతోందని వెల్లడించింది. సిద్దిపేటలోని శ్రీనగర్ కాలనీ వరద నీటిలో మునిగిపోయింది.

మొదటిపేజీ తరువాయి

# అల్పపీడనంతో అతలాకుతలం

**నిజామాబాద్,ఆగస్ట్28(సమయజ్యోతి ):**

అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించ నున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకు పోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడిక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు. కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి.ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉధృతికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. హవేలీఘనపూర్ మండలం రాజపేటతండాలోని వాగులో 10 మంది స్థానికులు చిక్కుకుపోయారు. అధికారుల సూచనతో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం రంగంలోకి దిగింది. 30 మంది జవానులు రాజాపేటకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వంతెన వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నది ప్రవాహదాటికి వంతెన పైకి వరద నీరు చేరింది. వరద కారణంగా మంబోజిపల్లి నుంచి ఎల్లాపూర్ వైపు అధికారులు రాకపోకలు నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వద్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది.

మొదటిపేజీ తరువాయి

# రేవంత్ నీరో చక్రవర్తి

సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన

రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని' హరీశ్ రావు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు. ముంపు గ్రామాల్లో తిరుగుతూ తామున్నామంటూ బాధితులకు భరోసానిచ్చారు. ప్రజలను పరామర్శించారు. బూరుగుపల్లి గ్రామంలో తెగిపోయిన రోడ్డు పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. అక్కడి నుంచి స్థానిక నాయకుల వాహనాలలో రాజాపేటకు బయలుదేరి వెళ్లారు.

మొదటిపేజీ తరువాయి

## మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో

# నీరు నిల్వ అసాధ్యం

మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించిన సీపీఎం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరుల కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.ఎస్ గోపి, మండల కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకటేష్,ఎస్. అజయ్, టి.రాఘవేంద్రలు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయాలని నాలుగేండ్ల పాటు ప్రతి సంవత్సరం 15 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు జరిగాయి. అందులో భాగంగా మొదటి దఫా ఛార్జీల పెంపు 2000 సంవత్సరంలో జరిగింది. ప్రారంభ సంవత్సరంలో వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొమ్మిది వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమైంది. వినూత్నమైన పోరాటానికి రూపకల్పన జరిగింది. ఉమ్మడి రాష్ట్ర బంద్ రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణంగా నిర్వహించడం జరిగింది. ప్రజా పోరాటం లో లక్షలాదిమంది పాల్గొన్నారు. 99శాతం మంది విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకించారు. మంత్రులను ఘెరావ్ చేశారు 2000 సంవత్సరం ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మరో జలియన్ బాగ్ ల చేయాలని ప్రభుత్వం చూసిందని బషీర్ బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షం కురిపించింది. పదుల సంఖ్యలో తూటాలు దూసు కెళ్ళాయి. వందల సంఖ్యలోప్రజలు తీవ్రంగా గాయాల పాలయ్యారు. రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలు అమరులయ్యారు. వారి త్యాగం వృథా కాలేదు. విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయిందంటే అది వారి త్యాగ ఫలితమే నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్నదంటే అది ఆ ఉద్యమ ఫలమే బలహీన వర్గాలకు, పేదల కాలనీలకు విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరాలకు, స్థానిక సంస్థలకు ఇస్తున్న రాయితీలకు కారణం ఆనాటి నుండినేటివరకు విద్యుత్ బోర్డు మూడుముక్కలైనా ప్రభుత్వరంగంలో



ఉండటమే కారణం. లేదంటే ఈ వెసులుబాట్లు ఉండేవి కావని అన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వచ్చి ప్రజల ఆస్థులు, సంపదలు ఏమీ మిగలకుండా కేవలం కొద్ది కుటుంబాల వ్యక్తిగత ఆస్తిగా మారిందని ఆనాడు. కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే, ఆస్తులు కాపాడబడ్డాయి. ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా నివారించాం. అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో కేంద్రం లోని బీజేపీ స్మార్ట్ మీటర్ లను ప్రవేశ పెట్టె విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్. ఈ. శ్యాంసుందర్,మాజీ సర్పంచ్ టీ.గోపాల్,వెంకటన్న, కె.అంజి, తిరుమల శ్రీను,కరుణాకర్, వెంకటేష్, అమిన్,మనోహర్, నారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని రక్షిస్తాం

### : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 28.

లక్ష్మణ చందా మండలం మునిపెల్లి గ్రామంలో నిన్న వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.



## మట్టి గణపతులు పంపిణీ చేసిన ఏసీపి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో మట్టి గణపతులను ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ కాలుష్య నివారణకు మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, అధ్యక్షులు జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కార్యదర్శి జీవన్, కోశాధికారి వంశీ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రమణ, ప్రసాద్, లింగం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆలంపల్లి గ్రామంలో 25 గొర్రెలు దొంగతనం...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా

మండల కేంద్రంలోని ఆలంపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 25 గొర్రెలను దొంగతనం చేశారని బాధితులు కృష్ణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కుర్వ సంఘం అధ్యక్షుడు మహాలింగప్ప తెలిపిన వివరాల ప్రకారం ఆలంపల్లి గ్రామానికి చెందిన చేగుంట నింగప్ప 15 గొర్రెలు మరియు మీస నింగప్ప 10 గొర్రెలు అదృశ్యమైనట్లు సమాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.



## ఊరు వాడలలో కొలువు దీరిన గణనాథులు

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 28 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండలి లో నవరాత్రులలో బాగంగా గణేష్ లు ప్రతిష్టించి పూజలు నిర్వహించడం జరిగింది

## బంగారు గూడ మైనారిటీ స్కూల్ ను సందర్శించిన జిల్లా అధికారులు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

బంగారు గూడ మైనారిటీ స్కూల్ లో ఈరోజు జిల్లా ఆదికారులు సందర్శించారు డా. నరేందర్ రాటోడ్ ,డా సాధన మేడం, షేక్ ఖలీం హైమద్, సూపరేంటెబ్ కృష్ణవేణి, స్కూల్ యొక్క వంటగది, హాస్టల్, భోజనశాల, పరిశుభ్రత గూర్చి, వ్యక్తి గత పరిశుభ్రత గూర్చి స్కూల్ ప్రిన్సిపాల్ ఫారిన సుల్తానా ను అడిగినారు,క్యాంపులో అ%ా%కోలి డా సర్ఫరాజ్, సూపర్ వైజార్స్ బి. సుభాష్, శకుంతల, ఎం ఎల్ హెచ్ పి కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ ప్రేమసింగ్, స్కూల్ సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు,



## ఫులాజి బాబా జయంతి పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఆధ్యాత్మిక గురువు శ్రీ సిద్ధ మహా యోగ పీఠం సిద్దేశ్వర సంస్థాన్ అధిపతి శ్రీ సంత్ సద్గురు ఫులాజి బాబా 101 వ జయంతి కి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. గురువారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆదిలాబాద్ ధ్యాన మందిర కమిటీ సభ్యులు సుకుమార్ పేట్కులే బృందం ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆగస్టు 30వ తేదీన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం పట్నాపూర్ లో జరిగే శ్రీ సద్గురు ఫులాజి బాబా101 వ అధికారిక జయంతి ఉత్సవాలకు అతిథిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత ఆయన చేత పోస్టర్లను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్. ప్రతాప్ సింగ్, గెడాం విట్టల్, సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురిని, ఏడు గేదలను గాయపరిచిన కుక్క..



సమయజ్యోతి న్యూస్ పతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామంలో గురువారం పిచ్చి కుక్క దాడి ఘటన జరిగింది. పిచ్చికుక్క ముగ్గురు వ్యక్తులను, ఏడు గేదె దూడలను గాయపరిచింది. గ్రామస్తులు కుక్కను వెంటాడి వధించారు. కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు, ప్రభుత్వ యంత్రాంగాన్ని అభ్యర్థిస్తున్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి...

సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట

అచ్చంపేట మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ సర్వే కార్యక్రమం. సింగారం, చందాపూర్ గ్రామాలలో చేయడం జరిగింది. సింగారం గ్రామ సమస్యలపై సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శి మంజుల గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ సింగారం గ్రామంలో మంచినీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ కావాలని గ్రామంలో నూతనంగా మరిన్ని సిసి రోడ్ పనులు చేయాలని చంద్ర సాగర్ నీళ్లు గ్రామంలో సాగునీటి అవసరాలకు వచ్చే విధంగా కాలువలు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని మరియు చందాపూర్ గ్రామం ఊరి చివరన ఉన్న హైవే రోడ్డుకు టచ్ అయ్యే రోడ్డు ని వెంటనే గ్రామం వైపు నుండి సిసి రోడ్డు వేయాలని అచ్చంపేట మండలంలో గల అన్ని గ్రామాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. సింగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్న ఇండ్లను పార్టీ బృందం తరఫున పరిశీలించడం జరిగింది. గ్రామంలో చెత్తాచెదారంతో పాటు గుడిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొండమోని చిన్న ఆంజనయ్య, రవి నాయక్, శివనాయక్, పానుగంటి సాయిబాబు,గెనుమోని ఆంజన్న,.జగన్, రాంబాబు యాదవ్, మనోహర్ యాదవ్, శీను, లచ్చి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 28.

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్క రణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్న లిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి. ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగు తూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందు తుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయ మూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారా యని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజ లకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయ కుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందా లన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణ గారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరి గిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందు కంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకు తూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేడ్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయ వ్యవస్థ బలంగా నిలబ డడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గు తున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెల రోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చే యాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జర గాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాల పాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చిం చాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూను కోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యాతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి.

# మాతృ భాష తెలుగుకు వన్నె తెచ్చిన వాడుక భాషా ఉద్యమ కారులు గిడుగు




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

తెలుగు తల్లి పలుకు మాధుర్యమే
తెలిసిన ప్రతి మాటలో సత్యమే
పద్య రాగాలలో సిరుల సౌందర్యం
నిద్దురిస్తుంది
నదిలా ప్రవహించే నవ్వుల మాతృ భాషా
నవరసాల పల్లకిలో నడిచే భాష
తల్లి మాటల తియ్యతనమిది
తన ఊపిరి లోనే జీవం ఉంది
తేనెలోలోకే తీయని భాష

మాతృ భాషగొప్పదనం గూర్చి ఎంతో మంది కవులు రచయితలు ఎన్నో రకాలుగా వర్ణించారు

గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగష్టు 29 లో జన్మించారు తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు . గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నాము.

గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగష్టు 29 వ తేదీ శ్రీకాకుళము జిల్లా పర్వతాలపేట అనే గ్రామంలో జన్మించాడు. అతని తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. వీర్రాజు పర్వతాలపేట ఠాణాలోరివెన్యూ అధికారిగా పనిచేస్తుండేవాడు. 1875 దాకా ప్రాథమిక విద్య ఆ ఊళ్ళోనే సాగింది. తండ్రి చోడవరం బదిలీ అయ్యి అక్కడే జ్వరంతో 1875 లోనే చనిపోయాడు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి మహారాజావారి ఇంగ్లీషు పాఠశాలలో ప్రవేశించి 1875 మొదలు 1880 వరకు విజయనగరంలో గడిపాడు. 1879 లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావు రామమూర్తికి సహాధ్యాయి. ఆ ఏడే రామమూర్తికి పెండ్లి అయింది. 1880లో ముప్ఫై రూపాయల జీతం మీద పర్లాకిమిడి రాజావారి బళ్ళో ఫస్టుఫారంలో చరిత్ర బోధించే అధ్యాపకుడైనాడు. సంసారబాధ్యత తల్లి, ఇద్దరు చెల్లెళ్ళురామమూర్తి పై బడింది. ప్రైవేటుగా చదివి 1886 లో ఎఫ్.ఏ., 1894 లో బి.ఏ. మొదటి రెండు భాగాలు ఉత్తీర్ణుడయ్యాడు. 1896 లో మూడోభాగంలో ఉత్తీర్ణుడై పట్టం పుచ్చుకున్నాడు. ఇంగ్లీషు, సంస్కృతాలు గాక, ప్రధాన పాఠ్యాంశంగా చరిత్ర తీసుకుని రాష్ట్రంలో మొదటి తరగతిలో, రెండోర్యాంకులో ఉత్తీర్ణుడయ్యాడు. రాజావారి ఉన్నత పాఠశాల తరువాత కళాశాల అయింది. అప్పుడు అతనికి కళాశాల తరగతులకు పాఠాలు చెప్పే యోగ్యత వచ్చింది.

సవర భాష పాండిత్యం

ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నాడు. ఈ పరిశ్రమ చాలా ఏళ్ళు జరిగింది.

సవరభాషలో పుస్తకాలు వ్రాసి, సొంతడబ్బుతో బళ్ళు పెట్టి, అధ్యాపకుల జీతాలు చెల్లించి, సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశాడు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913 లో "రావు బహదూర్" బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నాడు. ముప్ఫై అయిదేళ్ళ కృషితో 1931 లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్ని, 1936 లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించాడు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931 లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938 లోను అచ్చువేశారు. 1934 లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్ని ఇచ్చి గౌరవించింది. "సవర" దక్షిణ ముండా భాష. మనదేశంలో మొట్టమొదట ముండా ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించినవాడు గిడుగు రామమూర్తి. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబంలో ఒక శాఖ ముండాభాషలు. ఆర్యభాషా వ్యవహర్తలు మన దేశానికి రాకముందునుంచి వీళ్ళు మనదేశంలో స్థిరపడ్డారు. వీరిని "శబరు"లనే ఆదిమజాతిగా ఐతరేయ బ్రాహ్మణం లో పేర్కొన్నారు.

సవర భాషకు వ్యాకరణం తయారుచేసే సందర్భంలో తరచూ సవరాలు నివసించే అరణ్య పర్యంతలలో సంచరించడంవల్ల మలేరియా జ్వరం వచ్చి క్వినయిన్ వాడడంవల్ల బధిరత్వం వచ్చింది.

ఉన్నత పాఠశాల లో చరిత్ర పాఠాలు చెప్పే రోజుల్లోనే దగ్గరలో ఉన్న ముఖలింగ దేవాలయాల్లో ఉన్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని చదివాడు. విషయపరిశోధన చేసి వాటి ఆధారంగా ఎన్నో చారిత్రకాంశాలు, ముఖ్యంగా గాంగవంశీయుల గురించి రామమూర్తి ఇంగ్లీషులో ప్రామాణికవ్యాసాలు వ్రాసి వివిధ పుస్తకాలలో ప్రచురించాడు. 1911 లో గిడుగు 30 ఏళ్ళ పదవీకాలం పూర్తికాగానే అధ్యాపకపదవి నుంచి స్వచ్ఛందంగా రిటైరయ్యాడు. అంతకు కొద్ది సంవత్సరాల ముందే ఆధునికాంధ్ర భాషాసంస్కరణ వైపు అతని దృష్టి మళ్ళింది.

రామమూర్తికి చిన్నప్పటినుంచి విద్యాసక్తి, కార్యదీక్ష, సత్యాన్వేషణం ప్రధాన లక్షణాలు. సవరలు, హరిజనులూ అంటరాని జనాలని అప్పటి సంఘం అంటుండే ఆ కాలంలోనే, అతను సవర విద్యార్థులకు తన ఇంట్లోనే బస ఏర్పరచి, భోజనం పెట్టేవాడు. 1930 లో ఒడిషా ఏర్పడనున్నప్పుడు, పర్లాకిమిడి రాజా తన పర్లాకిమిడి తాలూకా అంతటిని ఒడిషా రాష్ట్రంలో చేర్పించడానికి ప్రయత్నించినపుడు, తెలుగువారికి నాయకునిగా రామమూర్తి నిలిచి ప్రతిఘటించాడు. ఆ తాలూకాలో చాలా భాగాన్ని, పర్లాకిమిడి పట్టణాన్ని ప్రభుత్వం అక్రమంగా ఒడిషాలో చేర్చడంవల్ల, తెలుగువారికి అన్యాయం జరిగిందని తెలియజేస్తూ అతడు 1936 లో ఒడిషా రాష్ట్ర ప్రారంభోత్సవం జరిగే దినం ఉదయమే పర్లాకిమిడిలో ఉండడానికి ఇష్టపడక, వెంటనే రాజమహేంద్రవరం వచ్చి అక్కడే తన శేషజీవితాన్ని గడిపాడు.వీరు జనవరి 22 న 1940 న మరణించారు

ప్రతి ఒక్కరూ వారిని స్పూర్తిగా తీసుకోవాలి వారి జయంతి ని నిర్వహించి మాతృ భాష తెలుగు కు ఉన్న తెగులును తరిమి కొడదాం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్తర ప్రత్తుత్తరాలు తెలుగు లోనే జరపాలి అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయాలి మంత్రిత్వ్య శాఖను ఏర్పాటు చేయాలి మాతృ భాషా అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి తెలుగు మహా సభలు నిర్వహించాలి ప్రభుత్వ కార్యాలయాల చిరునామాలు తెలుగులో రాయించాలి జై తెలుగు జై జై తెలుగు

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
ఆగస్ట్ 29 న తెలుగు భాషా దినం సందర్భంగా మరియు గిడుగు రాంమూర్తి పంతులు జయంతి
9848445134

# రాబోయే 48 గంటల వరకు భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిపి సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో




రాబోయే 2-3 రోజుల వర్ష సూచన దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గురువారం నిజామాబాద్ జిల్లా సిపి సాయి చైతన్య జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల భద్రతా దృష్ట్యా 24 7 పోలీస్ అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనవసరంగా బయటకు వెళ్ళరాదు. ఎక్కడనైనా విద్యుత్తు తీగలు కింద పడ్డ లేదా వేలాడుతున్న లేదా వర్షపు నీటికి తగిలిన వాటిని ఎవ్వరు కూడా తాకరాదు. వాటిని తాకినట్లయితే విద్యుత్ ప్రవాహం కలిగి ప్రమాదం సంభవించును. గణేష్ మండలి నిర్వాహకులు మండపం వద్ద తగు జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి. ప్రధానంగా విద్యుత్ తీగల వద్దకు ఎవరు వెళ్ళవద్దు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలను తాకరాదు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు, గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వినాయక విగ్రహం ప్రతిష్టించిన చోటా మండపము నిర్వాహకులు తప్పనిసరిగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. రెవెన్యూ , మునిసిపల్, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712659700 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.



# జాతీయ రహదారిపై లారీ డ్రైవర్లకు భోజన వసతి కల్పించిన అధికారులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా జాతీయ రహదారిపై గురువారం లారీ డ్రైవర్లు భోజన వసతి లేక అసౌకర్యానికి గురికాగా, వారికి ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎస్సై శైలేందర్,ఆర్ ఐ లు గంగాధర్, భరత్, ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ రమణ, ఎం పి ఓ గంగా మోహన్, జూనియర్ అసిస్టెంట్లు నిషాత్ రెడ్డి, ప్రభాకర్, వీఆర్ఏ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎస్పీ గ్రేట్ ఆఫీసర్స్..

# ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం..

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడి, వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్, బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని భారత వైమానిక దళం హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.

**ఎప్పటికప్పుడు పర్యవేక్షణ**

ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు.

**క్షేమంగా ఇంటికి..**

ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేట వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి.. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ.. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం సేవలు వినియోగించుకోవాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లోలెవెల్ కాజ్వేల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.వివిధ అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని పేర్కొన్నారు.



# గాంధీనగర్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మున్సిపాలిటీ గాంధీ నగర్ లో కొలువుదీరిన వినాయక మండపంలో కుమ్మరి వెంకటేష్ కుమ్మరి సాత్విక దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు.



# వరద బాధితుడిని ఒడ్డుకు చేర్చిన ఎన్డీఆర్ఎఫ్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ శివారులో వరదలో చిక్కుకున్న ప్రవీణ్ ను బుధవారం అర్ధరాత్రి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సురక్షితంగా ఒడ్డుకుచేర్చింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు.



# మహిళాపై అఘాయిత్యానికి పాల్పడ్డ వ్యక్తిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి



పట్టణంలోని 1వ జోన్ కి చెందిన సింగరేణి ఉద్యోగి గంధం శ్రీకాంత్ (31) ఇంటి ఎదురుగా ఉంటున్న వృద్ధురాలిని పప్పు ఉడికిందో లేదో చూడమని ఇంటిలోకి పిలిచి మద్యం మత్తులో మహిళ (55) పై అఘాయిత్యానికి పాలుపడ్డాడు మహిళ అరవడంతో అరుపులు విని మహిళ కోడలు వచ్చి తలుపులు కొట్టడంతో ఎనుక నుండి పారిపోయాడు గంట, రెండు గంటల తరువాత ఇంటికి తిరిగి వచ్చాక శ్రీకాంత్ ని పట్టుకొని చెట్టుకు కట్టి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేసి అప్పగించారు. మందమర్రి పట్టణం ఫస్ట్ జోన్ కు చెందిన 55 సంవత్సరాల మహిళను ఆమె ఇంటి ముందు ఉంటున్న గంధం శ్రీకాంత్ అనే సింగరేణి ఉద్యోగి ఇంట్లో పప్పు ఉడికిందా లేదా చూడటానికి బాధితురాలిని ఇంట్లోకి పిలిచి ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసి ఆమెను చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ వెయ్యి రూపాయలు ఇస్తాను నేను చెప్పినట్లు విను లేకుంటే చంపేస్తానని బెదిరించాడని. ఆమె భయంతో గట్టిగా అరవడంతో దగ్గర్లో ఉన్న బాధితురాలి కోడలు వచ్చి నిందితుని ఇంటి డోర్ కొట్టడంతో నిందితుడు వెనుక గోడ దూకి పారిపోయాడు బాధితురాలు ఫిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగిందని. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

## అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 28 :

ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధృతి తీవ్రతను అంచనా వేశారు. ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి భయాందో ళనలకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా,



ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్. బృందాలకు, పోలీసులకు సూచించారు. కాగా, వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు, రామడుగు, లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# భారీ వర్షంలో నేరడిగొండ మండలంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 28 బజార్ హత్నూర్

నేరడిగొండ మండల కేంద్రంలోని భారీ వర్షాలకు పలు కాలనీలు నీట మునిగిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాలనీల్లో పర్యటించారు. నీటిలో మునిగిన పలు ఇండ్లను పరిశీలించారు. బ్రిడ్జిలు, డ్రైనేజీలను పరిశీలించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, గులాబ్, సాబ్లే సంతోష్, శాదబ్, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు ఉన్నారు



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం

## పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది..ప్రజలు ఆందోళన చెందవద్దు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 28 :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని భరోసా కల్పించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమతమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, అవసరమైన చోట ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.భారీ వర్షాల వల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువులు, వాగులు తెగిపోయి రోడ్లు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, భీంగల్, ఇందల్వాయి మండలాల్లోని కొండాపూర్, తూంపల్లి, గడ్కోల్, ముషీర్ నగర్, హొన్నాజీపేట్, వాడి, నడిమితండా, బెజ్జోరా, సిర్నాపల్లి గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయని అన్నారు. పై ప్రాంతాలలో మూడు చెరువులు తెగిపోగా, సుమారు 12,413 ఎకరాలలో ఇసుక మేటలు వేయడం, నీట మునగడం వల్ల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. వరద నీటి ప్రవాహం తగ్గిన మీదట పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. 13 చోట్ల పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని, 29 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లకు నష్టం జరిగిందని అన్నారు. వర్షానికి ఒక నివాస గృహం పూర్తిగా కూలిపోయిందని, మరో ఆరు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. 60 కరెంటు స్తంభాలు, మరో 60 కండక్టర్లు పడిపోయాయని, కొన్ని చోట్ల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు నీట మునిగాయని కలెక్టర్ వెల్లడించారు. వరద ప్రవాహం వల్ల ఎనిమిది గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాన్ని పంపడంతో పాటు, రూరల్ శాసన సభ్యులు భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి తాను స్వయంగా గ్రామాన్ని సందర్శించి ముంపు పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం చందూర్, ధర్పల్లి, డిచ్పల్లి, నిజామాబాద్ రూరల్, జక్రాన్పల్లి మండలాల్లో 7 పునరావాస కేంద్రాలను నెలకొల్పి, అవసరమైన ఆహార పదార్థాలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించామని, 164 కుటుంబాలకు చెందిన 358 మంది ఈ శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. జిల్లలో ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించలేదని, వరద నీటిలో చిక్కుకుపోయిన 17 మందిని సురక్షితంగా కాపాడడం జరిగిందని తెలిపారు. కప్పలవాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో భీంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక శాఖ బృందం రెస్క్యూ చేసిందని అన్నారు. బెజ్జోర వద్ద ఆటోలో వెళ్తున్న ఆరుగురిని జేసీబీ సహాయంతో కాపాడడం జరిగిందని, ఇందల్వాయి మండల దోన్కల్ లో ఫాంహౌస్ లో చిక్కుకుపోయిన వ్యక్తిని, ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద 8 మందిని కాపాడడం జరిగిందని వివరించారు. కామారెడ్డి %-% రామాయంపేట మధ్య హైదరాబాద్ కు వెళ్ళే మార్గంలో వరద నీటి ప్రవాహం వల్ల వాహనాలు ముందుకు వెళ్ళే పరిస్థితి లేక ట్రాఫిక్ స్తంభించిపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్, ముప్కాల్, బాల్కొండ ప్రాంతాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి నిరీక్షిస్తున్న లారీల డ్రైవర్లకు 600 వరకు ఫుడ్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశామని కలెక్టర్ తెలిపారు. కాగా, మరో 48 గంటల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్లవద్దని హితవు పలికారు. ముఖ్యంగా చేపలు పట్టే వారు, ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకూడదని సూచించారు.




# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి:కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## సీ.పీ సాయి చైతన్య తో కలిసి వరద ఉద్ధృతిపై సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 28 :** రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు వరద పరిస్థితిపై సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# అధికార.. విపక్షాలు ఎదురుపడ్డాయి.

## ఆత్మీయ పలకరింపులు జరిగాయి!

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మీడియాలో నిత్యం అధికార విపక్షాలు విమర్శించుకోవడం సుపరిచితమే కాగాఅధికార.. విపక్షాలు ఎదురుపడ్డాయి. ఆశించిన మేర ఉత్కంఠ ఏమి జరగలేదు. ఆత్మీయ పలకరింపులు జరిగాయి. అమ్మయ్య అందరూ సంతోషించారు. భారీ వర్షాల కారణంగా పరివాహక ప్రాంతాలు కూడవెల్లి వాగు, పాల్వంచ వాగు నుంచి వరద ఉధృతికి పొంగిపొర్లుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ప్రాజెక్టును గురువారం కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేటీఆర్ క్షేత్రస్థాయి సందర్శన జరిపారు.

# లారీ డ్రైవర్లకు ఆహార పొట్లాలు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మెండోరా మండలం సమీపంలోని జాతీయ రహదారి 44పై భారీ వర్షాల కారణంగా నిలిచిపోయిన లారీల డ్రైవర్లకు అధికారులు అండగా నిలిచారు. గురువారం తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఆర్ఎ వేణుగోపాల్ చారి తమ సిబ్బందితో కలిసి లారీ డ్రైవర్లకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు బాబా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని సన్మానించిన కుమ్మరి సంఘ సభ్యులు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 28 బజార్ హత్నూర్**

బోథ్ మండలంలోని కౌట గ్రామ కుమ్మరి సంఘ సభ్యులు నేరడిగోండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి రూ. 3 లక్షలు మంజూరు చేసినందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వామి, ప్రభాకర్ రెడ్డి, చిన్న రెడ్డి, రమేష్ రెడ్డి, భీం రెడ్డి తదితరులు ఉన్నారు



# పిహెచ్సిలో అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న రోగులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తలెత్తిన పలు సమస్యలతో రోగులు అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో ఆసుపత్రి భవనం పైకప్పు (స్లాబు) నుండి నీటి దారలు పడుతున్నాయి. గర్భిణీలకు సరైన ఆరోగ్య సేవలు అందకపోవడం పట్ల విమర్శలు వినవస్తున్నాయి.




# సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వరద ప్రాంతాలను గురువారము బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటించి, సందర్శించారు. నర్మాల ప్రాజెక్టును, సిరిసిల్ల నుండి కామారెడ్డి వెళ్లే మార్గంలో కొనసాగుతున్న పాల్వంచ వాగు ఉధృతిని సందర్శించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆరా తీశారు.



## విద్యుత్ పునరుద్ధరణ పనులు : సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

భారీ వర్షాల తాకిడికి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఆవునూరు కొండాపూర్, రామలక్ష్మణులపల్లె తదితర గ్రామాల్లో నేలకొరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. సెస్ సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లుగా తెలిపారు.



## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం పై అధికారులను ఆరా తీశారు. ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27.5 టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే దగ్గరుండి ముమ్మర చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, డీఈలు శ్రీనివాస్, అంజయ్య, ఇన్చార్జి తాసిల్దార్ భూపేష్, ఎంపీడీవో జయశిలా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న పోలీసు వాహనాన్ని ఢీకొన్న కంటైనర్ లారీ

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా ఆదిలాబాద్,మహారాష్ట్ర సరిహద్దు పెనుగంగా బ్రిడ్జి,డొల్లారా గ్రామం వద్ద గురువారం పోలీసు విధులు నిర్వహిస్తుండగా ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుండి కంటైనర్ లారీ ఢీకొట్టింది.వాహనంలో కూర్చుని ఉన్న జైనథ్ సిఐ డి సాయినాథ్ మరియు వాహనం బయట ఉన్న డ్రైవర్ షబ్బీర్ కు గాయాలు కాగా స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బంది ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని ఇద్దరిని పరిశీలించడం జరిగింది.మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ని ఎలాంటి అత్యవసర పరిస్థితి నెలకొన్న మెరుగైన సేవల నిమిత్తం సమాచారం అందించి,ఉత్తమమైన వైద్య చికిత్సలను అందించేలా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ సూచించారు.



## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం అన్ని మండలాల విద్యాధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో భాగంగా పదవ తరగతిలో 100%ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని సూచించారు.గత సంవత్సరం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించుటలో అమలుపరచిన ప్రణాళికను కృష్ణ మండల విద్యాధికారి నిజాముద్దీన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను చేసి వివరించారు కృష్ణ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కృష్ణ మండలంలోని కున్సీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని చూసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించి, జిల్లాలో అన్ని పాఠశాలలో ఈ విధంగానే ఆదర్శంగా తీసుకుని అమలు చేయాలని కోరారు.



## నవయువ సేవా సమితి నవరాత్రి ఉత్సవాలు



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రము లోని నవయువ సేవా సమితి యువజన సంఘం ఆధ్వర్యంలో అయ్యప్పను పోలి ఉన్న మట్టి వినాయక మూర్తి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తోపారం అశోక్ తెలిపారు.

## వాడవాడలో కొలువుదిరిన గణనాథుడు... భక్తుశ్రద్ధలతో భక్తులు పూజలు...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణ పేట జిల్లా

మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో బుధువారం వాడ,వాడలో గణనాథుడు కొలువుదీరినాడు.భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పసిడి పంటలు పండాలని అలాగే ఆయురారోగ్యాలతో, సుఖశాంతాలతో ప్రజలందరూ ఉండాలని భక్తులు గణనాథుని కోరుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో వ్యవసాయం,ఉద్యానవన పంట నష్టాల గణన,ఆయిల్ పామ్ సాగు,యూరియా సరఫరా,పర్యవేక్షణ వంటి ముఖ్య అంశాలపై చర్చ జరిపారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో లు),జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఫ్యాక్స్,హార్టికల్చర్,డీఎం మార్క్ ఫెడ్ అధికారులు,ఐ2లు పాల్గొన్నారు.పంట నష్టాల గణన ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు సమర్థవంతమైన మద్దతు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మండలాల వారిగా సర్వే ప్రక్రియ పై ఆరా తీశారు.ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు సర్వే చేశారు,ఇంకా ఎన్ని ఎకరాలు సర్వే చేయాలి,ఫార్మాట్,ఎక్స్ ఎల్ లో ఎంట్రీ చేయాలని సూచించారు.సర్వే పూర్తి కానీ మండలాల్లో వేగవంతం చేసి త్వరగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.పూర్తయిన మండలాల ఏఈవో లను పూర్తి కాని మండలాల గ్రామాలకు పంపించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన ఆవశ్యకంగా అభిప్రాయపడ్డారు.ఆయిల్ ఫాం సాగు లక్ష్యాలను సాధించాలని,మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలనీ ఆదేశించారు.యూరియా,ఇతర ఎరువుల సరఫరా పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వచ్చే నాలుగు వారాలపాటు అత్యంత జాగ్రత్తలు పాటిస్తూ యూరియా పై ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,అలాగే నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తూ దాని లాభాల గురించి వివరించాలని అన్నారు.ఎంఆర్పి కంటే ఎక్కువ ధరలకు ఎవరైనా అమ్మినట్లు ఫిర్యాదుల వస్తే ఏఈవో ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆగస్టులో నిర్వహించిన మాదిరిగానే సెప్టెంబర్ లో కూడా యూరియా స్టాక్ వివరాలు,ఈపాస్ యంత్రాలు,ప్రతీ రోజూ ఓపినింగ్ బ్యాలెన్స్,యూరియా స్టాక్ వివరాలను 23 ఫ్యాక్స్ కేంద్రాలలో బోర్డులు ఏర్పాటు చేసి డిస్ప్లే చేయాలనీ ఆదేశించారు.బిల్ బుక్ మెయింటేన్ చేయాలనీ,సిట్టింగ్ అధి కారులు అందుబాటులో ఉండాలని, ఆయిల్ ఫాం నెలవారీ లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన మార్గదర్శకాలను జారీ చేశారు.డిఏఓ శ్రీధర్ స్వామి,డీసీఓ మోహన్, డిహెచ్ఎస్ఓ,ఏఓ లు,ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్ తహసిల్దార్ కార్యాలయం లోకి వరద నీరు

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 28 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వరద నీరు రావడంతో కార్యాలయ సిబ్బంది ఇబ్బంది కలిగింది అలాగే ప్రధాన రహదారి పై నుంచి కూడా వరద నీరు ప్రవహించడం జరిగింది లోతట్టు ప్రాంతాలు నీరు రావడంతో ప్రజలు ఇబ్బంది కలిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు



# సీఐ ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఉమ్మడి జైనథ్ మండలం సీఐ సాయినాథ్ ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఆదిలాబాద్ మహారాష్ట్ర సరిహద్దు పెనుగంగా అభ్యర్థి వద్ద డొల్లార జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీఐ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆస్పత్రికి వెళ్లి సీఐ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సీఐతో పాటు గాయపడ్డ డ్రైవర్ అలీం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



# గ్రామస్తుల సమక్షంలో దూరం కొలవాలంటూ వందుర్‌గూడ గిరిజనుల డిమాండ్

మంచిర్యాల, దండేపల్లి మండలం:

వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వందుర్‌గూడ గ్రామానికి సంబంధించి హైకోర్టుకు సమర్పించిన దూరం సర్టిఫికేట్‌పై స్థానిక గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వందుర్‌గూడ గ్రామ పటేల్ మరియు తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సేన అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు మొకాశి ఆధ్వర్యంలో గిరిజనులు దండేపల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల సమక్షంలోనే వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి వందుర్‌గూడ వరకు దూరాన్ని మళ్లీ కొలవాలని వారు డిమాండ్ చేశారు.గ్రామస్తుల ప్రకారం, అసలు దూరం 1.4 కి.మీ. మాత్రమే ఉండగా, దండేపల్లి మండల పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నోటీసు ఇవ్వకుండానే దానిని లి2 కి.మీ.లిగా చూపుతూ సర్టిఫికేట్ తయారు చేసి కోర్టుకు సమర్పించారని వారు ఆరోపించారు. ఈ తప్పుడు సమాచారం న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించడమే కాకుండా, గిరిజన సమాజానికి అన్యాయం చేస్తోందని అన్నారు.ఇప్పటికే గతంలోనూ అధికారులు గ్రామ సభ తీర్మానాలను పట్టించుకోకుండా తప్పుడు సమాచారంతో ప్రభుత్వం, శాసనసభలను తప్పుదారి పట్టించి ప్రజలకు నష్టం కలిగించారని, ఆ సందర్భంలో హైకోర్టు వారిపై శిక్షా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అలాంటి పొరపాటు జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు."ఇలాంటి తప్పుడు చర్యల వల్ల గిరిజనులు రాజ్యాంగబద్ధమైన హక్కులను కోల్పోవలసి వస్తోంది. వెంటనే గ్రామస్తుల సమక్షంలో దూరాన్ని కొలవాలి. లేనిపక్షంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌పైనా చట్టపరమైన చర్యలు తప్పవు" అని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగుపటేల్, మండల అధ్యక్షుడు ఆత్రం జలపతిరావు పటేల్, గ్రామస్థులు టేకం భీంరావు, కోవ మారుతి, ఆడ చందు, కుంరం బాపురావు తదితరులు పాల్గొన్నారు



# వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ

కరీంనగర్,ఆగస్ట్28(సమయజ్యోతి ):

సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

# మూసీలో పడి వ్యక్తి గల్లంతు

హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):

రంగారెడ్డి, హైదరాబాద్ లో కురుస్తున్న వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక వ్యక్తి మూసీ నదిలో పడి గల్లంతవ్వడం కలకలం రేపింది. గురువారం సాయంత్రం మూసీనదిలో పడిపోవడంతో ప్రమాదం చోటు–చేసుకుంది. చాదర్‌ఘాట్ శంకర్‌నగర్ దగ్గర జరిగింది ఈ ఘటన. సలీం అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడిపోవటం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన సలీం కోసం హైడ్రా, బృందాలు గాలిస్తున్నాయి. ఘటనా స్థలానికి స్థానికులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కుటు–ంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు వ్యక్తి ఆచూకీ దొరకలేదు. రాత్రి సమీపిస్తుండటంతో గాలింపు చర్యలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఆందోళన వద్దు: జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 28.

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు.గురువారం రాత్రి ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు. ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని, వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్‌పేట్, శాంతినగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అంతకుముందు అటవీ శాఖ అతిథి గృహంలో ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో వర్షపాతం వివరాలు, వరద పరిస్థితులు, నష్ట నివారణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దూసుకెళ్తోంది: అబ్దుల్ వాహిద్

వికారాబాద్, తెలంగాణ : సమయజ్యోతి

టీపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ వాహిద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని, ముఖ్యంగా మైనారిటీల అభివృద్ధి కోసం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ ఖాదర్ తో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పై చేస్తున్న ఆరోపణలు అసత్యమని, ప్రజల విశ్వాసం ఇప్పటికీ కాంగ్రెస్ పైనే ఉందని స్పష్టం చేశారు.వికారాబాద్ జిల్లా నివాసి అయిన అబ్దుల్ వాహిద్ 16 ఏళ్ల వయసులో కాంగ్రెస్ పార్టీలో చేరి, నలభై ఐదేళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఉన్నారు. ఎన్ఎస్‌యూఐలో తన రాజకీయ జీవితం మొదలుపెట్టి, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ, జిల్లా కార్యదర్శి, మండల పార్టీ అధ్యక్షుడు వంటి అనేక కీలక పదవులను చేపట్టి, ప్రస్తుతం టీపీసీసీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. "నాకు రాజకీయాలు అధికారం కోసం కాదు, ప్రజాసేవ కోసం. నాకు వచ్చిన ప్రతి పదవిని ఒక బాధ్యతగా, ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించాను," అని ఆయన చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన రాజకీయ గురువని వాహిద్ గారు పేర్కొన్నారు. ఆయన కృషితో వికారబ్బాద్‌లో ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజ్ మంజూరై, అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. అంతేకాకుండా ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో ఉర్దూ బోర్డులు ఏర్పాటు కావడం మైనారిటీలకు గొప్ప విజయం అని పేర్కొన్నారు. "ప్రసాద్ కుమార్ గారు చేసిన ఈ కృషిని మైనారిటీలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. గత ప్రభుత్వాల వలె కాకుండా, ఆయన నిజాయితీగా మైనారిటీల కోసం పనిచేశారు," అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ముస్లిం మంత్రులు కేవలం పేరుకే పదవులు దక్కించుకున్నారని, వారికి అసలు అధికారాలు లేవని వాహిద్ వ్యాఖ్యానించారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ముస్లిం మంత్రిని నియమిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, "300 మంది నాయకులు చేరారని చెబుతున్నారు, కానీ వాస్తవంగా ముగ్గురిని కూడా చూపలేరు," అని ప్రశ్నించారు.బీఆర్ఎస్, టిడిపి వంటి పార్టీల నుండి ఆహ్వానాలు వచ్చినప్పటికీ, తన సిద్ధాంతాలకు ఎప్పుడూ భంగం కలగనీయలేదని వాహిద్ చెప్పారు. "సమానత్వం, సెక్యులరిజం, న్యాయం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ నిలిచింది. నేను ఆ విలువల నుండి ఎప్పుడూ వెనుదిరగలేదు," అని అన్నారు. యువతకు సందేశమిస్తూ, "యువత నిజాయితీ, సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి రావాలి. ప్రజాసేవ కోసం రావాలి, స్వలాభం కోసం పార్టీలు మార్చుకోవద్దు," అని వి లం ఎ ని చ్చా రు . 45 సంవత్సరాల రాజకీయ సేవల అనంతరం టీపీసీసీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమించబడటం తన జీవితంలో గర్వకారణమని అబ్దుల్ వాహిద్ తెలిపారు. చివరగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల నిజమైన స్వరం కాంగ్రెస్ పార్టీగానే మిగిలి ఉంటుందని పునరుద్ఘాటించారు.





# జంటజలాశయాలకు భారీగా వరద హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత నిండుకుండలా హుస్సేన్ సాగర్

హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):

రెడ్రోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు జంట జలాశ యాలను నిండుకుండలా మార్చాయి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. చేవెళ్ల, వికారా బాద్, మొయినాబాద్, మోమిన్‌పేట, చిలుకూరు వంటి మండలాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలాశయాలకు గణ నీయంగా ఇన్‌ఫ్లో పెరిగింది. హిమాయత్ సాగర్‌కు ప్రస్తుతం సుమారు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మూడు గేట్లు– ఎత్తి, 2,300 క్యూసెక్కుల వరద నీటిని మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో ఉస్మాన్ సాగర్‌లోనూ భారీగా నీరు చేరుతోంది. ఈ జలాశ యానికి సుమారు 1,600 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధి కారులు నాలుగు గేట్లు– ఎత్తి 2,106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతే సురక్షిత ప్రాం తాలకు తరలించుకునేలా సూచనలు చేస్తున్నారు. వరదనీటి విడుదల కారణంగా తక్కువ ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలని హెచ్చరిం చారు. ఇక జంట జలాశయాల్లో వరద నీరు కొనసాగుతున్న పరిస్థితి ఇంకా రెండు రోజుల పాటు– కురిసే వర్షాలపై ఆధారపడి ఉండనుంది. వర్షాల తీవ్రత అలాగే ఉంటే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని జంట జలాశయాల పరిస్థితిని అధికారులు సమీక్షిస్తూ, నిరం తరంగా పర్యవేక్షి స్తున్నారు. వరద నీటిని సుర క్షితంగా వదులుతూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటు–వంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తింది. ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటినట్లు– అధికారులు చెబుతున్నారు. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ 1520 క్యూసెక్కులు ఉండగా.. 1190 క్యూసెక్కుల నీరు మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513.75 మీటర్లు కాగా.. హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. హుస్సేన్ సాగర్ నుంచి తూముల ద్వారా నీటిని మూసి లోకి వదులుతున్నట్లు– అధికారులు చెబుతున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

## -మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా-అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వ రరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె- కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందిం చాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయం లో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎస్టీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపిం చేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

## -భారీ వర్షలతో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డు-వాహనాలను దారి మళ్లించినట్లు ట్రిఫిక్ డిసిపి వెల్లడి

**హైదరాబాద్ఆగస్టు 28(సమయజ్యోతి ):**

తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల 44వ నంబర్ జాతీయ రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్‌హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు- పేర్కొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు- ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్-రామాయంపేట్- కామారెడ్డి-డిచ్‌పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. భారీ వాహనాలను మేడ్చల్ వద్ద.. సాధారణ వాహనాలను రామాయంపేట వద్ద మళ్లిస్తున్నట్లు- తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమవైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# వరదలతో అప్రమత్తంగా ఉన్నాం

## ఇప్పటికే పదిమంది మృతి చెందినట్లు సమాచారం

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

ఉత్తర తెలంగాణను భారీ వర్షాలు ముంచెత్తాయి. వరదల కారణంగా ఇప్పటి వరకు 10 మంది చనిపోయినట్టు- సమాచారం ఉందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు- చెప్పారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న దాదాపు 2వేల మందిని రక్షించినట్టు- చెప్పారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా బాధితులను రక్షించినట్లు డీజీపీ వివరించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు- చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు- చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఒకవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ.. వరదలపై పోలీసు శాఖ పోరాటం చేస్తోందని తెలిపారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం తరలించేందుకు డీజీపీ కార్యాలయంలో కూడా అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామని డీజీపీ తెలిపారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో వరద సందర్శనలు ఎదురుపడ్డ కెటిఆర్ బండి..పలకరింపులు

**రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా నర్మాలలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. నర్మాలలో వరద బాధితులను పరామర్శించి వస్తుండగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్‌ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా అంటూ ఒకరికొకరు పలుకరించుకున్నారు. కష్టపడుతున్నవంటూ ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనంతరం నర్మాల బాధితులను పరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

# ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం

## రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు

## అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్

**నిజామాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు.

# ఖమ్మంలో పొంగుతున్న వాగులు

**ఖమ్మం,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

ఖమ్మం జిల్లా కొణిజర్లలో భారీ వర్షం కురిసింది. ఈ ప్రభావంతో పగిడేరు, నిమ్మవాగు, జన్నారం ఏరు, రాళ్లవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొణిజర్ల, మల్లుపల్లి మధ్య రోడ్డు పైనుంచి పగిడేరు ప్రవహిస్తుండటంతో కొణిజర్ల, ఏన్కూరు మండలాల రాకపోకలు నిలిచిపోయాయి. కొణిజర్ల, పెద్దమునగాల, పెద్దగోపతి, గుబ్బగుర్తి చెరువులు అలుగు పారుతున్నాయి. వాగుల ఉద్ధృతితో ఆ పరిసర ప్రాంతాల్లోని పంటలు నీట మునిగాయి. తీవ్రంగా నష్టపోయినట్లు- రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొణిజర్ల మండలంలో 120 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు- అధికారులు వెల్లడించారు.

# పలురైళ్లు రద్దు..పలు దారిమళ్లింపు

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో పాటు- కొన్ని రైళ్లు దారి మళ్లించినట్లు-, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసినట్లు- దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. 36 రైళ్లు రద్దు, 25 రైళ్లు దారి మళ్లింపు, 14 రైళ్లను పాక్షిక్షంగా రద్దు చేసినట్లు- ఆయన వివరించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల రైలు మార్గంలో వరద నీరు ముంచెత్తింది. దీంతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# కామారెడ్డి జిల్లాలో పలు రోడ్లు ధ్వంసం బీబీపేట-కామారెడ్డి వంతెన ధ్వంసం

**కామారెడ్డి,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కుంభవృష్టి ధాటికి పలుచోట్ల జనజీవనం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో వరద నీటి దాటికి వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిజామాబాద్ వైపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. క్యాసంపల్లి శివారులో హైవేపై ఏర్పడిన గుంత కారణంగా రోడ్డు ధ్వంసమైంది. మెదక్-బోధన్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. పోచారం జలాశయానికి భారీగా వరద పో-టె-త్తడంతో మెదక్, బోధన్ ప్రధాన రహదారిపై హై లెవల్ వంతెన కొట్టు-కుపోయింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపులా వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరో మార్గం నుంచి వాహనాలు ప్రయాణించే విధంగా అధికారులు ఏర్పాట్లు- చేశారు.

# నిండుకుండలా మానేరు జలాశయం మిడ్‌మానేరులోకి భారీగా వరదనీరు

**కరీంనగర్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో మానేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నర్మాల వద్ద ఎగువ మానేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో దిగువకు వరద నీటిని విడుదల చేశారు. మరోవైపు మిడ్ మానేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మధ్య మానేరు 17 గేట్ల నుంచి 33 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సిద్దిపేట, మెదక్, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో నేడు, రేపు తెలంగాణలో భారీవర్షాలు కురిసే అవకాశముంది. నేడు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ తెలిపింది. నేడు ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# వరద ముంచెత్తడంతో గ్రామాలు ఖాళీ సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు

**కామారెడ్డి,ఆగస్ట్28(సమయజ్యోతి ):**

భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈక్రమంలో డోంగ్లి మండలంలోని సిర్పూర్, హాసన్ టాక్లి, పెద్దటాక్లి గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ (సలాబత్ పూర్) ఆంజనేయస్వామి ఆలయంలో తలదాచుకున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటు-ంబాలు డోంగ్లి మండల కేంద్రానికి వెళ్లాయి. సిర్పూర్‌లో 246, పెద్దటాక్లిలో 190, హాసన్ టాక్లిలో 120 కుటు-ంబాల వారు తమ ఇళ్లకు తాళాలు వేశారు. పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. నియోజక వర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా జలాశయాల గేట్లు- ఎత్తి వరద నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్, ఆదిలాబాద్ మధ్య రాకపోకలకు అంతరాయం

## జాతాయ రహదారులు దెబ్బ తినడంతో పలు సూచనలు

**నిర్మల్ఆగస్ట్28(సమయజ్యోతి ):**

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళున్న వాహనదారుల కోసం నిర్మల్ జిల్లా పోలీసులు ప్రత్యేక సూచనలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో భారీ వరద నీటి కారణంగా రహదారుల ఘోరంగా దెబ్బతినడంతో వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి వరకు వచ్చిన తర్వాత అక్కడ నుంచి వాహనదారులు గమ్యం చేరుకునేందుకు ఏ వైపుగా ప్రయాణించాలో రూట్ మ్యాప్ విడుదల చేశారు.ఆదిలాబాద్ నుంచి వాహనదారులు కొండాపూర్ బ్రిడ్జి చేరుకున్న తర్వాత అక్కడ నుంచి ఎడమవైపుకు మళ్లి డైవర్షన్ మార్గాన్ని ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మార్గంలో వాహనదారులు మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ రూట్ ఛేంజ్ గురించి ఎస్పీ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. కాబట్టి, ప్రయాణికులు ముందస్తుగా మార్గ సమాచారం తెలుసుకుని ప్రయాణించాలని భద్రతాపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నుంచి కఐ 44 (నాగ్‌పూర్ హైవే) మీదుగాఆదిలాబాద్ వెళ్లే వాహనదారుల భద్రత కోసం సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఓ ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఈ జాతీయ రహదారి మీదుగా హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే హెవీ వెహికల్స్ మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద డైవర్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నుంచి సిద్దిపేట్, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ చేరుకోవాలి. లైట్ వెయిట్ వెహికల్స్ నడిపేవారైతే మేడ్చల్ అనంతరం వచ్చే తూప్రాన్ వద్ద డైవర్షన్ తీసుకుని హెవీ వెహికల్స్ కోసం సూచించిన రూట్ మ్యాప్ ప్రకారమే ఆదిలాబాద్ వెళ్లాలి.

# వాగు అవతల చిక్కుకున్న పశువుల కాపరి

## వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్,ఆగస్ట్28(సమయజ్యోతి ):**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపెల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ఘటన ప్రదేశంలో కలెక్టర్ తో పాటు- జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.



# సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ 20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య

**హైదరాబాద్,ఆగస్టు 28(సమయజ్యోతి ):**

వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి పెరగనుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు-లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు- మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు.సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇండోర్-నాగ్‌పుర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు-లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు- రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు-లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు

## -రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ-అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్టు 28(సమయజ్యోతి ):



ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమం÷-తరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ- హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ-హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

## -కుటుంబ వివరాలు..పథకాల నమోదు-అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీ డిజైన్

## -అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్టు 28(సమయజ్యోతి ):



రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందు పర్చాలని, ఎప్పటికప్పుడు వివ రాలను అప్‌డేట్ చేయాలని అధి కారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వ హించారు. ఈ సమీక్షకు ఉన్నతాధి కారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకు న్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుం బానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుం బానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివ రాలను పొందుపరచాలని ముఖ్య మంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించు కోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసర మైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్ని పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్స హించేలా చర్యలు చేపట్టాలని సూచిం చామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించు కుంటున్నా రంటూ సీఎం వ్యాఖ్యా నించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

## -ముంపు ప్రాంతమంటూ కథనాలు-బురద జల్లండంతో పాటు కుట్ర రాజకీయాలు

## -సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్

విజయవాడ,ఆగస్టు 28(సమయజ్యోతి ):

ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమ రావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టు-బడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు. అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమ రావతి ముంపు ప్రాంతం కాదు.. అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## కృష్ణానదికి పెరుగుతున్న వరద-అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

మచిలీపట్నం,ఆగస్టు 28(సమయజ్యోతి ):

కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు- తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీ-మ్ సిద్ధంగా ఉన్నట్లు- కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. బుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు- ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ఎవరూ వాగులు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు-న్నామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

# ఏపి వ్యాప్తంగా భారీ వర్షాలు

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
## రాకపోకలకు తీవ్ర అంతరాయం
## మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా ఆదేశాలు
## పరిస్థితిని సమీక్షించిన హోంమంత్రి అనిత

అమరావతి,ఆగస్టు 28(సమయజ్యోతి ):

ఏపీలో భారీ వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లు తున్నాయి. రోడ్లు నీటితో నిండిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉంది. మత్స్యకారులు సముద్రానికి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. అవసరం లేకుండా బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. గురువారం నాడు హోంమంత్రి అనిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు హోంమంత్రి అనిత. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారాయన. ప్రస్తుత ఇన్‌ఎ÷-లో, ఔట్ ఫ్ల 3.62 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

## బుడమేరకు ప్రమాదం లేదు: కలెక్టర్

విజయవాడ,ఆగస్టు 28(సమయజ్యోతి ):

ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుడమేరు వద్ద వరద ఏమీ లేదని.. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ తెలిపారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్‌లో కురుస్తున్న వర్షాలతో మున్నేరుకు వరద నీటి ప్రవాహం వస్తోంది. దీనివల్ల ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదు. ప్రకాశం బ్యారేజీ వద్ద మరో గంటలో మొదటి ప్రమాద హెచ్చరికతో 95 గ్రామాలపై ప్రభావం పడుతుంది. వాళ్లకు పునరావాస కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు- చేశాం. కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి. పల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని లక్ష్మీశ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

విజయవాడ,ఆగస్టు 28(సమయజ్యోతి ):

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల నేపథ్యంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

# యువకుడి మృతిపై పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

## కటుంబానికి అండగా ఉంటామని హామీ

అమరావతి,ఆగస్టు 28(సమయజ్యోతి ):

వాలీబాల్ ఆడటానికి పోల్స్ నిలబెడుతున్న సమయంలో ఆకస్మాత్తుగా విద్యుత్ ప్రసారమై కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఏడిద చరణ్ అనే యువకుడు మృతిచెందాడు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చరణ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని భరోసా ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు యువకులు గాయపడ్డారని అధికారులు చెప్పారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు- చెప్పుకొచ్చారు పవన్. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలని సూచించారు. క్రీడా ప్రాంగణాల్లో, పని ప్రదేశాల్లో పోల్స్ లాంటివి నిలిపేటప్పుడు, ఎత్తైన ప్రదేశాల్లో నిర్మాణాలు చేపట్టే సమయంలో విద్యుత్ షాక్‌కు ఆస్కారం లేకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏ దశలోనూ అశ్రద్ధ వహించొద్దని, ప్రమాదాలు సంభవిస్తే కుటు-ంబ సభ్యులు తీవ్ర ఆవేదన చెందుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని పవన్ కల్యాణ్ కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్

అమరావతి,ఆగస్టు 28(సమయజ్యోతి ):

ఏపీ వ్యాప్తంగా 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రూ.1,129 కోట్లతో సొంత భవనాలను నిర్మించ తలపెట్టింది. ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80శాతం కేంద్రమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్లతో నిర్మించాల్సి ఉందన్నారు. వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి చెప్పారు.



# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో అకృతి హీరోయిన్‌గా నటించారు.బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రృథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న ప్రృథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు.లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అకృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, అకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అకృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.

# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే నా లక్ష్యం

## నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు

## ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను

## టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ



టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్? మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్టు క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా. నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు.తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్?ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు.ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు.షమీ తన చివరి వన్డే మ్యాచ్?ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్?లో టీమ్?ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్?ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్?కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్?తో ఐదు టీ20ల సిరీస్?లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్?లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# అత్యధిక స్కోర్లు చేసిన జట్లలో భారత్ అగ్రస్థానం

## ఆసియా కప్ టీ20 చరిత్రలో రికార్డు

టీ20 క్రికెట్ అంటే పరుగుల పండుగ. బ్యాటర్లకు ఎక్కువగా కలిసొస్తుందని క్రికెట్ ప్రేమికులు కూడా భావిస్తారు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది. బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్‌లతో జట్టుకు విజయాలు అందించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పాకిస్తాన్ 2022 సంవత్సరం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ బౌలర్లను ఉతికారేసింది. పాక్ కెప్టెన్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ చేసిన భారీ భాగస్వామ్యంతో 193 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ స్కోరు ఆసియా కప్ %%20 చరిత్రలో పాకిస్తాన్ జట్టుకు అత్యధిక స్కోరు.భారత్ జట్టు చేసిన స్కోరు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. భారత్ 2022లో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ఇండియా 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. ఈ మ్యాచ్ లో హాంకాంగ్ ఓడిపోయింది. శ్రీలంకతో 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో బంగ్లా ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు అద్భుతంగా రాణించి జట్టును గెలిపించారు. బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 183 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద స్కోరు చేసినా బౌలర్లు డిఫెండ్ చేయలేకపోయారు. శ్రీలంక చివరి ఓవర్లలో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.




# నేటి నుంచే కబడ్డీ పండుగ

## పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం

## విశాఖపట్టణం వేదికగా అకురార్పణ

కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్ కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది.



# రాజమౌళిపై ధోనీ ప్రశంసల జల్లు



సౌతిండియాలో సూపర్ స్టార్ రజినీకాంత్‌తో పాటు సూర్య అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. సమయం దొరికితే వారి సినిమాలు చూస్తానని చెప్పాడు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ.. ఫేవరేట్ హీరోలకు గురించి ప్రశ్నించగా ఈ వ్యాఖ్యలు చేశాడు. సూర్యకు చెందిన సింగమ్ మూవీని సబ్‌టైటిల్స్‌తో చూశానని, బాగా నచ్చిందని కూడా ధోనీ చెప్పాడు రజినీకాంత్ అంటే తనకు చిన్నప్పటి నుంచి ఇష్టమని ధోనీ అనేక ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. రజినీకాంత్‌కు తాను డైహార్డ్ ఫ్యాన్ అని, ఆయన సినిమాలు చిన్నప్పటి నుంచి చూసేవాడినన్నాడు. తెలుగు హీరోల గురించి ధోనీ ఎక్కడా నేరు ప్రస్తావించకున్నా.. అల్లు అర్జున్, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు చూస్తారనే ప్రచారం ఉంది. తన జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎంఎస్ ధోనీ అన్‌టోల్డ్ స్టోరీస్ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరగ్గా.. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



# తెలుగు సినిమాలో నటించకపోవడానికి కారణం ఇదే : కమలినీ ముఖర్జీ

**ఒక తెలుగు సినిమాలో తన పాత్రను చిత్రీకరించిన విధానం నిరాశ కలిగించిందన్న కమలినీ ముఖర్జీ**


**ఆ పాత్రపై అసంతృప్తితోనే టాలీవుడ్ కు దూరమయ్యానని వెల్లడి**

**నాగార్జున ఇప్పటికీ హ్యాండ్సమ్ అని కితాబు**


'ఆనంద్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, తొలి సినిమాతోనే అందరి మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు నటి కమలినీ ముఖర్జీ. ఆ తర్వాత 'గోదావరి', 'గమ్యం' వంటి చిత్రాలతో నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే, దాదాపు దశాబ్ద కాలంగా ఆమె తెలుగు సినిమాల్లో కనిపించకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. ఇన్నేళ్లు టాలీవుడ్‌కు దూరం కావడానికి గల అసలు కారణాన్ని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.ఒక తెలుగు సినిమాలో తాను పోషించిన పాత్రను తెరపై చిత్రీకరించిన విధానం తనకు తీవ్ర నిరాశను కలిగించిందని కమలినీ తెలిపారు. ఆ పాత్రను తాను ఊహించుకున్న దానికి, తెరపై చూపించిన దానికి మధ్య చాలా తేడా ఉందని, ఆ అసంతృప్తితోనే తెలుగు సినిమాల్లో నటించడం మానేశానని ఆమె స్పష్టం చేశారు. ఆ ఒక్క సంఘటన తనను బాగా బాధపెట్టిందని, అందుకే టాలీవుడ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.ఈ సందర్భంగా తాను కలిసి పనిచేసిన హీరోల గురించి ప్రస్తావించారు. "నాగార్జున ఇప్పటికీ ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. సెట్స్‌లో సహ నటులతో చాలా సరదాగా ఉంటారు. ఇక శర్వానంద్ విషయానికొస్తే, ఆయన చాలా సహజంగా నటిస్తారు. పని పట్ల ఆయనకున్న అంకితభావం గొప్పది. తానొక స్టార్ అని నిరూపించుకోవాల్సిన అవసరం ఆయనకు లేదు" అని కమలినీ పేర్కొన్నారు.కాగా, రామ్ చరణ్ హీరోగా 2014లో వచ్చిన 'గోవిందుడు అందరివాడేలే' చిత్రంలో కమలినీ చివరిసారిగా తెలుగు తెరపై కనిపించారు. ఆ తర్వాత తమిళంలో 'ఇరైవి', మలయాళంలో మోహన్‌లాల్‌తో కలిసి 'పులిమురుగన్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు.


# బాహుబలి ది ఎపిక్ ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు.బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్డించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని



నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.





# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క

పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే..ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్దంగా ఉంది.

# రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యన్సర్లతో షూట్

రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో-హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.

# మిరాయ్ ట్రైలర్ విడుదల

యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొంది స్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు-, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు-బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.





# ఓజి సువ్వి..సువ్వి పాట విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685